జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 208 | SANDESHAM TIMES | బుధవారం 24- 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


## బెల్టు షాపుల కట్టడికి
# హర్యానా మోడల్‌పై అధ్యయనం

**ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని ఆదేశం**

**ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని సూచన**

**లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన**



అద్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు. సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి

మిగతాది 2 లో...

## వీడియో సాక్ష్యాలతో కేసీఆర్‌ను
# కడిగేసిన రేవంత్ రెడ్డి!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కేసీఆర్.. చంద్రబాబు శిష్యుడు కాబట్టే తెలంగాణకు జల ద్రోహం చేశారన్న రేవంత్
- గతంలో కేసీఆర్ మాట్లాడిన మాటల వీడియోను ప్రదర్శించిన సీఎం
- కేసీఆర్ సభలు పెట్టే చోటల్లా ఈ వీడియోను ప్రదర్శిస్తామని హెచ్చరిక

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** గత పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ జల ప్రయోజనాలను పొరుగు రాష్ట్రానికి ఎలా ధారాదత్తం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టారు. ఆదివారం విలేకరుల సమావేశంలో తన మొబైల్ ఫోన్‌లో పాత వీడియోలను ప్రదర్శించారు. అందులో కేసీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ భూభాగం ఎత్తులో ఉంది, నీటిని ఎత్తిపోయడం ఖర్చుతో కూడుకున్న పని.. కాబట్టి ఏపీ సోదరులే ఆ నీటిని వాడుకోవాలి" అని కేసీఆర్ చెప్పడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రశ్నించారు. ఇచ్చాపురం నుంచి శ్రీకాళహస్తి వరకు బరాజ్‌లు కట్టుకోవాలని చంద్రబాబుకు సలహా ఇచ్చింది కేసీఆరేనని, పట్టిసీమ ప్రాజెక్టును గొప్పగా పొగిడింది కూడా ఆయనేనని రేవంత్ ఆరోపించారు. "పోతిరెడ్డిపాడు నుంచి 10 టీఎంసీల నీటిని తరలించుకోమని చెప్పి.. మన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సామర్థ్యాన్ని మాత్రం 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి కుదించిన ఘనత కేసీఆర్‌దే" అని మండిపడ్డారు. కేసీఆర్ బహిరంగ సభలు పెట్టే చోటల్లా ఆయన ఏపీ ప్రాజెక్టులను సమర్థిస్తూ మాట్లాడిన ఈ వీడియోలను ప్రదర్శిస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో బీఆర్ఎస్‌కు రహస్య సయోధ్య కుదిరిందని రేవంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. "కాళేశ్వరం

మిగతాది 2 లో...

## ఏపీ రాజధానికి 2024 నుంచి చట్టబద్ధత

**కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**

**అమరావతి రాజధానిగా శాశ్వతమన్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**

**రాజధాని చట్టబద్ధతకు కేంద్రం అంగీకారం తెలిపిందన్న పెమ్మసాని**

**రాజధాని ప్రాంతంలో పలు ఐటీ కంపెనీల ఏర్పాటుకు సీఎంతో చర్చిస్తానని వెల్లడి**

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** భవిష్యత్తులో రాజధాని అమరావతిని ఎవరూ కదిలించకుండా శాశ్వత చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. 2024 నుంచే

మిగతాది 2 లో...



## పీవీ సునీల్ కుమార్ పై డీజీపీకి ఫిర్యాదు చేసిన రఘురామ

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుపై ఐపీఎస్ సునీల్ కుమార్ తీవ్ర ఆరోపణలు
- అన్ని పదవుల నుంచి రఘురామను వెంటనే తొలగించాలని డిమాండ్
- ఆయన అరెస్టయితే అమరావతి బ్రాండ్ దెబ్బతింటుందని వ్యాఖ్య
- సునీల్ కుమార్‌పై డీజీపీకి ఫిర్యాదు చేసిన రఘురామ
- సర్వీస్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ప్రత్యారోపణలు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, సస్పెండ్ అయిన ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ మధ్య వివాదం తీవ్రస్థాయికి చేరింది. రఘురామపై సునీల్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేస్తూ,



## చంద్రబాబును ఓసారి గురువు అంటారు, మరోసారి కాదంటారు

**రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు విమర్శ**

**చంద్రబాబు మీ గురువు అని మేం అంటే రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేస్తాడన్న హరీశ్**

**మొన్న వెంకయ్యతో స్వయంగా చంద్రబాబే తన గురువు అని అంగీకరించాడని వెల్లడి**

**ఓసారి దేవత అంటారు, మరోసారి బలిదేవత అంటారని విమర్శ**



**తెలంగాణ, సందేశం టైమ్స్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువు అని అంటే ఆయన తమపై విమర్శలు చేస్తారని, కానీ మొన్న మాజీ

2

## భారత్ హిందూ దేశం..

**దానికి రాజ్యాంగ సమ్మతి అవసరం లేదు: మోహన్ భగవత్**

- సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో భారత్ హిందూ దేశం అన్నది కూడా అంతే నిజమన్న భగవత్
- రాజ్యాంగంలో హిందూ అనే పదం చేర్చడం ముఖ్యం కాదని స్పష్టీకరణ
- ఆరెస్సెస్ ముస్లిం వ్యతిరేక సంస్థ కాదన్న ఆరెస్సెస్ చీఫ్
- కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అహం తగ్గుతుందని వ్యాఖ్య


మిగతాది 2 లో...

## నీకంటే మాకే అనుభవం ఎక్కువ'

- కేటీఆర్‌కు అహంకారం ముదిరిందన్న కడియం శ్రీహరి
- తాము ఆడవాళ్లమో, మగవాళ్లమో తెలుసుకోవాలంటే స్టేషన్ ఘన్‌పూర్‌కు రావాలని హితవు
- రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే

2

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్‌కు అహంకారం ముదిరిందని, మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారంటూ



# బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం

శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

**పెరిగిన మద్యం విక్రయాలు** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

# పీవీ సునీల్ కుమార్ పై డీజీపీకి ఫిర్యాదు చేసిన రఘురామ

ఆయన్ను అన్ని పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం తెలిసిందే. దీనికి ప్రతిగా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న సునీల్ కుమార్‌ను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలంటూ రఘురామ డీజీపీకి ఫిర్యాదు చేశారు. రఘురామకృష్ణరాజుపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసిందంటూ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సునీల్ కుమార్... ఆయన్ను, ఆయన కుటుంబసభ్యులను అరెస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్న వ్యక్తి అరెస్ట్ అయితే అది రాష్ట్రానికే తలవంపులని, అమరావతి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, నారా లోకేశ్ కష్టపడి తెస్తున్న పెట్టుబడులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. న్యాయం అందరికీ సమానంగా ఉండాలని, తనను సస్పెండ్ చేసినప్పుడు రఘురామను కూడా పదవి నుంచి తప్పించాలని సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. కేసు విచారణ పూర్తయి, న్యాయస్థానంలో నిర్దోషిగా తేలిన తర్వాత ఆయనకు ఏ పదవి ఇచ్చినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సునీల్ కుమార్ ఆరోపణలపై రఘురామకృష్ణరాజు తీవ్రంగా స్పందించారు. సునీల్ కుమార్ సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, ఆన్‌లైన్ వీడియోలో చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొంటూ డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఆయనపై తక్షణమే డిస్మిసల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని కోరారు.

# పేదవారికి ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్...

- యువనాయకులు బండారు సంజీవ్...
- మొత్తం 30మందికి రూ37,73,948ల విలువైన చెక్కుల పంపిణీ...



**(సందేశం టైమ్స్- రావులపాలెం)** అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా చేయూతనందిస్తుందని యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన రాష్ట్ర బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారితో కల్సి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు.సీఎం సహాయనిధి కోసం ఎవరికి ఎటువంటి సహకారం కావల్సి ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి రూ.10,4,411లు రావులపాలెం మండలానికి చెందిన 6గురికి రూ.12,16,836లు, కొత్తపేట మండలానికి చెందిన 9మందికి రూ.8,01,308లు ఆలమూరు మండలానికి చెందిన 8 మందికి రూ.4,01,393లు, 4 ఎల్వోసీలకు రూ.12,50,000లు, మొత్తం రూ.37,73,948ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.



# చంద్రబాబును ఓసారి గురువు అంటారు, మరోసారి కాదంటారు



ఉపరాష్ట్రపతిని కలిసి చంద్రబాబే తన గురువు అని చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకసారి చంద్రబాబు నీ గురువు అంటే ఆగ్రహం వ్యక్తం చేస్తావు, మరోసారి తానే స్వయంగా నా గురువు అని అంగీకరిస్తాడని, దేవత అంటారు, బలిదేవత అంటారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి విమర్శలు చేయడంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడారని అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అద్భుత ఆర్థిక ప్రగతి సాధించిందని అన్నారు. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా కేసీఆర్ నిలిపారని అన్నారు. మూడు రెట్ల జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం పెరిగిందని వెల్లడించారు. కానీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి అయి రెండేళ్లైనా ఇంకా ప్రిపేర్ కాకుండా సభకు వస్తున్నారని విమర్శించారు. ఆయన సగం సగం ప్రెస్ మీట్లు పెట్టి పరువు తీస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టిన కాసేపటికే రేవంత్ రెడ్డి తన ఇంట్లోనే మీడియాతో చిట్‌చాట్ పెట్టారని అన్నారు. దీనితోనే ఆయనది ఎంత మరుగుజ్జు మనస్తత్వమో వెల్లడవుతోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక అరాచకత్వం పెరిగిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని అన్నారు. రాజకీయాల కోసం రాష్ట్రం పరువు తీయవద్దని కోరారు. సొంత పార్టీ నాయకులనే తొక్కుకుంటూ ఎదిగినట్లు రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని హరీశ్ రావు అన్నారు. రూ.50 కోట్లు పెట్టి రేవంత్ రెడ్డి పీసీసీ పదవిని కొనుగోలు చేసినట్లు గతంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారని గుర్తు చేశారు. నిజాయతీగా, త్యాగాల పునాదులపై ఎదిగిన నాయకత్వం బీఆర్ఎస్ పార్టీది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రి పదవులను గడ్డిపోచల్లా త్యాగాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ నేతలదని అన్నారు.

# ఏపీ రాజధానికి 2024 నుంచి చట్టబద్ధత

ఈ చట్టబద్ధత అమల్లోకి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే అటార్నీ జనరల్‌తో చర్చలు జరిగాయని చెప్పారు. తాడేపల్లిలోని తన నివాసంలో నిన్న మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. అమరావతికి త్వరలో ప్రత్యేక పిన్‌కోడ్, ఎస్‌టిడీ, ఐఎస్‌డీ కోడ్‌లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం అమరావతికి కేటాయించిన కేంద్ర సంస్థలతో చర్చలు జరిపి, వాటి కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను పర్యవేక్షిస్తున్న తపాలా శాఖ కేంద్ర కార్యాలయ పనులు మూడు నెలల్లోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాజధాని ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వారిలో సంతృప్తి కలిగిస్తున్నామని ఆయన అన్నారు. రాజధానిలో జనసాంద్రతను పెంచేందుకు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షిస్తామని, అలాగే కొన్ని ఐటీ కంపెనీల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని పెమ్మసాని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కాంప్లెక్సులు, హైకోర్టు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారులు, సిబ్బంది నివాస సముదాయాలను రెండేళ్లలో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైలు,



రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ఎల్‌పీఎస్ లేఅవుట్ల పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్లాట్ల పరిమాణాలను తగ్గిస్తే హైదరాబాద్‌లోని మరో పాతబస్తీగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలా కాకుండా వరల్డ్ క్లాస్ సిటీగా రాజధానిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అందుకు అందరూ సహకరించాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు.

# భారత్ హిందూ దేశం..




**జాతీయం, అమరావతి :**

"సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. దీనికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమా? భారత్ హిందూ రాష్ట్రం అన్నది కూడా అలాంటి సత్యమే" అని ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. కోల్‌కతాలో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. హిందూ రాష్ట్రం అనే భావనపై తన అభిప్రాయాలను ఆయన స్పష్టంగా వివరించారు. భారత్‌ను హిందూ రాష్ట్రంగా ప్రకటించేందుకు పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదని భగవత్ పేర్కొన్నారు. "ఎవరు ఈ దేశాన్ని మాతృభూమిగా భావిస్తారో, ఎవరు ఇక్కడి సంస్కృతిని గౌరవిస్తారో.. అప్పటి వరకు భారత్ హిందూ రాష్ట్రమే. రాజ్యాంగంలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అది ముఖ్యం కాదు. ఎందుకంటే ఇది ఒక సత్యం" అని ఆయన పేర్కొన్నారు. అలాగే, పుట్టుకతో వచ్చే కుల వ్యవస్థ హిందుత్వ లక్షణం కాదని ఆయన గుర్తుచేశారు. సంఘ్ ముస్లిం వ్యతిరేక సంస్థ అనే ప్రచారాన్ని భగవత్ కొట్టిపారేశారు. "ఆర్ఎస్ఎస్ పారదర్శకమైన సంస్థ. మాపై మీకు అనుమానం ఉంటే ఎప్పుడైనా వచ్చి చూడవచ్చు. మేము కేవలం హిందువులను సంఘటితం చేస్తాం, అంతమాత్రాన మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు" అని వివరించారు. హిందుత్వ అనేది ఒక సంకుచిత మతపరమైన గుర్తింపు కాదని, అది ఒక జీవన విధానమని ఆయన పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. "హిందువులకు ఉన్న ఏకైక దేశం భారత్ మాత్రమే. బంగ్లాదేశ్‌లోని హిందువులు తమ రక్షణ కోసం ఐక్యంగా ఉండాలి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి అండగా నిలవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. లివ్-ఇన్ రిలేషన్ షిప్స్ పై స్పందిస్తూ.. అది బాధ్యత నుంచి తప్పించుకోవడమేనని విమర్శించారు. వివాహ వ్యవస్థ అనేది కేవలం శారీరక తృప్తి కోసం మాత్రమే కాదని, అది సమాజానికి మూలమని చెప్పారు. దేశ జనాభాను సరిగ్గా నిర్వహించలేకపోయామని, 50 ఏళ్ల ప్రొజెక్షన్‌తో ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు ముగ్గురు పిల్లలు ఉంటే కుటుంబంలో 'అహం' తగ్గుతుందని, ఆరోగ్యం బాగుంటుందని తనకు తెలిసిందని భగవత్ పేర్కొన్నారు.

# వీడియో సాక్ష్యాలతో కేసీఆర్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి!

విఫలమై ఇన్ని రోజులవుతున్నా సీబీఐ విచారణకు కేంద్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక అధికారుల విచారణకు అడ్డంకులు ఎందుకు సృష్టిస్తోంది? దీన్ని బట్టే కేసీఆర్‌కు, కేంద్రానికి మధ్య ఉన్న దోస్తీ అర్థమవుతోంది" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజకీయంగా చంద్రబాబు శిష్యుడేనని, అందుకే ఆయనకు మేలు చేసేలా గోదావరి నీటిని వాడుకోమని చెప్పారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్, కేటీఆర్ మధ్య కనీస ఏకాభిప్రాయం లేదని ఎద్దేవా చేశారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి పరిశ్రమల తరలింపుపై తండ్రి ఒక మాట చెబితే, కొడుకు మరో మాట మాట్లాడుతున్నారని.. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తికి కనీస అవగాహన లేకుండా పోయిందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యంలో ఉందని, కావాలంటే దీనిపై నిజనిర్ధారణ కమిటీని వేయడానికి సిద్ధమని సీఎం పేర్కొన్నారు.



# నీకంటే మాకే అనుభవం ఎక్కువ'

ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గతంలో చేసిన విమర్శలపై కడియం తీవ్రంగా స్పందించారు. తనను, పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వాడిన పదజాలంపై కడియం తీవ్రంగా స్పందించారు. "మేము ఆడవాళ్లమో, మగవాళ్లమో తెలుసుకోవాలంటే స్టేషన్ ఘన్‌పూర్‌కు వచ్చి చూడు బిడ్డా.. ఇక్కడ 143 సర్పంచ్ స్థానాల్లో 100 మందిని గెలిపించుకున్నాం. మీ నాయన కేసీఆర్ కంటే నేను, పోచారం వయసులో రెండేళ్లు పెద్దవారం. నీకంటే మాకు రాజకీయ అనుభవం ఎక్కువ. మీ నాయన పదేళ్లు సీఎం చేస్తే.. నేను 14 ఏళ్లు మంత్రిగా పనిచేశా. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒక్కసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వర్తించా. అరే బిడ్డా.. గుర్తుంచుకో, నీకంటే మాకే ఎక్కువ రాజ్యాంగబద్ధమైన అనుభవం ఉంది" అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకే తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. "గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి నడుస్తున్నందునే నియోజకవర్గానికి రూ.1400 కోట్ల నిధులు వచ్చాయి. బీఆర్ఎస్ హయాంలో 36 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు.. అప్పుడు ఎవరైనా అనర్హతకు గురయ్యారా?" అని ప్రశ్నించారు. కేవలం నియోజకవర్గ ప్రయోజనాల కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై కూడా కడియం సెటైర్లు వేశారు. అభివృద్ధిని విస్మరించడం వల్లే ప్రజలు రాజయ్యకు రాజకీయ సమాధి కట్టారని ఎద్దేవా చేశారు. ఇక కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ తన ఫోటోలను ఫ్లెక్సీలలో వాడుకుంటున్నారని, తన ముఖం చూస్తేనే ఓట్లు పడతాయని వారికి అర్థమైందని చురకలు అంటించారు.

# పెరుగుతున్న ధరలకు చెక్ పెరట్లో పండిన కూరగాయలే అగ్గువ - ఆరోగ్యానికి భరోసా




**వంగూరు మండలం, కోనేటిపురం (సందేశం టైమ్స్):** నిత్యావసర కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, పెరట్లోనే కూరగాయలు సాగు చేసి కుటుంబ అవసరాలు తీర్చుకోవడమే కాకుండా అదనపు ఆదాయానికి మార్గం చూపిస్తున్నాడు వంగూరు మండలం కోనేటిపురం గ్రామానికి చెందిన యువకుడు తోట స్వామి. తమ ఇంటి ఆవరణంలో ఉన్న సీతాఫలం చెట్టుపై తీగ జాతి చిక్కుడును పెంచుతూ, పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసి గ్రామస్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. చిక్కుడు సాగులో ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించకుండా, పురుగుల నివారణకు కేవలం బూడిదను చల్లి సహజ పద్ధతిని అనుసరిస్తున్నట్లు తోట స్వామి తెలిపారు. దీంతో పురుగుల బెడద లేకుండా, ఆరోగ్యకరంగా చిక్కుడు కాస్తుందని ఆయన చెప్పారు. ఈ విధానంతో తమ కుటుంబానికి సరిపడా కూరగాయలు లభిస్తున్నాయని, మిగిలిన పంటను అమ్మకానికి కూడా ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. నగరాల్లోనే కాదు గ్రామాల్లో కూడా పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రతి ఇంట్లో ఉన్న చిన్న స్థలాన్ని వినియోగించి పెరట్లో కూరగాయల సాగు చేపడితే ఖర్చులు తగ్గడమే కాకుండా, రసాయన రహిత ఆహారం ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి సేంద్రియ సాగుపై దృష్టి పెట్టితే, కుటుంబ ఆర్థిక భద్రతతో పాటు సమాజానికి కూడా మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని వారు అంటున్నారు. పెరుగుతున్న ధరల మధ్య పెరటి సాగే పరిష్కారమని చాటి చెబుతున్న తోట స్వామి ప్రయత్నం, నేటి సమాజానికి అవసరమైన ఆరోగ్యకర జీవన విధానానికి సజీవ ఉదాహరణగా నిలుస్తోంది.

# ఆధునిక సాగుతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, 23 డిసెంబర్ 2025 :** సాంకేతిక యుగంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి మంచి లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ లాభదాయక సాగు వైపు నడిపించడంలో కే.వి.కే గడ్డిపల్లి కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కే.వి.కే శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా %-% వ్యవసాయ ప్రదర్శనను ఆటారీ డైరెక్టర్ షేక్ మీరాతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పీ, మూసి, పాలేరు ప్రాజెక్టుల ద్వారా సూర్యాపేట జిల్లాకు సమృద్ధిగా సాగునీరు అందుతోందని, దాంతో నాణ్యమైన సన్నబియ్యం ఉత్పత్తి చేసి తెలంగాణలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా మంచి డిమాండ్ సంపాదించుకున్నామని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, సన్న ధాన్యానికి




క్వింటాలుకు రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో సుమారు 80 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని, అధిక సాంద్రత విత్తన పద్ధతి ద్వారా పత్తిలో ఎక్కువ దిగుబడి, అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. సంప్రదాయ పంటలతో పాటు పామ్ ఆయిల్ సాగు, కూరగాయలు, పండ్ల తోటలు, మల్టీ క్రాపింగ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారిస్తే తక్కువ కాలంలో మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు. వానాకాలం ప్రారంభానికి ముందే సాయిల్ టెస్ట్ చేయించి, వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని పంటలు ఎంచుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు. కూలీల కొరతను అధిగమించేందుకు డ్రమ్ సీడ్, నేరుగా విత్తే పద్ధతుల ద్వారా వరి సాగు చేయాలని, ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని వివరించారు. రైతులు కలిసి ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం సబ్సిడీతో పాటు ఇతర సహాయాలు అందిస్తుందని తెలిపారు. అటారీ డైరెక్టర్ షేక్ మీరా మాట్లాడుతూ, వరి పంటను తక్కువ ఖర్చుతో అధిక లాభదాయకంగా మార్చేందుకు కెవికె శాస్త్రవేత్తలు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బయో ఫోర్టిఫైడ్ రైస్ సాగు ద్వారా ఆహార భద్రతతో పాటు పోషణ భద్రత కూడా సాధ్యమవుతుందని, సేంద్రియ ఎరువుల వినియోగంతో నేలసారాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రికరణ, ఉద్యానవన పంటలు, ప్రాసెసింగ్ ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ మురగన్ మాట్లాడుతూ, నూతన వంగడాలు, ఆధునిక సాగు పద్ధతులను కెవికె గడ్డిపల్లి ద్వారా రైతులకు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళా రైతులు ఎస్‌హెచ్‌జీలు, ఎఫ్‌పీఓలుగా ఏర్పడి సమూహంగా సాగు చేస్తే అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ రైతులకు పరికరాలు, విత్తనాలు అందజేయడంతో పాటు, నూతన పద్ధతులతో వ్యవసాయం చేస్తున్న రైతులను కలెక్టర్, ఆటారీ డైరెక్టర్ ఘనంగా సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. డీఏఓ శ్రీధర్ రెడ్డి, ఉద్యానవన అధికారి నాగయ్య, కెవికె శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకమే మా విజయ రహస్యం - కాంగ్రెస్ బలం గ్రామాల నుంచే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23సంగారెడ్డి జిల్లా** వట్పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి (దిలీప్) ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రమేష్ జోషి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు సమర్థంగా తీసుకెళ్లిన ఫలితంగా గ్రామస్థాయిలో పార్టీకి విశేష ఆదరణ లభించిందన్నారు. మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరింత కృషి చేసి భారీ మెజార్టీతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నూతన సర్పంచ్‌లు మాట్లాడుతూ, తమను ఘనంగా సత్కరించినందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పాత్రికేయ మిత్రులను కూడా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పట్లోళ్ల సంగమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, డైరెక్టర్ సాయి బాబా, రమేష్ రెడ్డి, పాషా పటేల్, అభిబ్, శంకరప్ప, దిగంబర్ రావు, ప్రశాంత్, నాగయ్య, చెన్నారెడ్డి, సిద్ధన్న, వీరన్న, నర్సింలు, సుధాకర్, వీరారెడ్డి, సంగప్ప, ఖలీల్, నరేందర్ రెడ్డి, శివశరణ్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ తిరుపతి లింగారెడ్డికి చిరు సన్మానం:చాకలి యాదగిరి



**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామ నూతన సర్పంచ్ తిరుపతి లింగారెడ్డికి గ్రామపంచాయతీ కార్మికులు చిరు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా, పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని గ్రామపంచాయతీ కార్మికులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగుదామని సూచించారు. సర్పంచ్ తిరుపతి లింగారెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని పారదర్శకంగా పనిచేస్తామని, గ్రామపంచాయతీ కార్మికుల సహకారం ఎల్లప్పుడూ అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి యాదగిరి, మహేష్, విట్టల్, మానేయ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదాన్ని వమ్ము చేయం - మెడికుందా గ్రామ అభివృద్ధే నా లక్ష్యం



**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23 డిసెంబర్** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మెడికుందా గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన యన్ చంద్రకళ సర్పంచ్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు మాట్లాడుతూ, గతంలో రాజకీయ పోటీ ఉన్నప్పటికీ ఈసారి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం ఉంచి అధిక మెజారిటీతో గెలిపించారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ యన్ చంద్రకళ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా పనిచేస్తూ పారదర్శక పాలనతో మెడికుందా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గురుజువాడ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం:మృతరీ ప్రియాంక రాజేందర్



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23డిసెంబర్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కోహీర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శు బీ గీత , ఆధ్వర్యంలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుగా మృతరీ ప్రియాంక రాజేందర్ , ఉపసర్పంచ్ గా సాయి కూమార్ , పది మంది వార్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు.సందర్భం గా గ్రామాల సర్పంచు మాట్లాడుతూ... అందరి సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తామని పేర్కొన్నారు. ఎల్లప్పుడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీటీసీ లు , ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు యువత యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులకు చేరుకున్న మాజీ సీఎం వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబర్ 23 (సందేశం టైమ్స్):** కడప జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసేందుకు క్యాంపు కార్యాలయం వద్ద జనాలు కిక్కిరిసిపోయారు. వైయస్ జగన్ను చూసిన జనాలు ఈలలు, కేకలు వేశారు. అనంతరం ఆయన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా జగన్ ను కలుసుకునేందుకు వైయస్సార్ అభిమానులు ఎగబడ్డారు. అందరికీ అభివాదం చేసుకుంటూ జగన్ వెళ్లారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. బుధవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఎస్టేట్లో తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించి అనంతరం పులివెందుల చేరుకుంటారని వైసీపీ వర్గీయులు వెల్లడించారు. 25వ తేదీ క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక సీఎస్ఐ చర్చి లో పాల్గొని అనంతరం పులివెందుల నుంచి బెంగళూరు వెళతారని వారు తెలిపారు.

# ప్రజల ఆశీర్వాదాన్ని వమ్ము చేయం - గౌతాపూర్ అభివృద్ధే మా లక్ష్యం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23డిసెంబర్ సంగారెడ్డి జిల్లా** వట్టిపల్లి మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచ్ తలారి స్వప్న, ఉపసర్పంచ్ ఎం.డి. అజాం తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ మాట్లాడుతూ, గౌతాపూర్ గ్రామంలో గతం నుంచీ రాజకీయ పోటీ కొనసాగుతున్నప్పటికీ, ఈసారి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉంచి అధిక మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని, గ్రామస్థులు సూచించే ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన సర్పంచ్ తలారి స్వప్న మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి, పారదర్శక పాలనతో గౌతాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇస్మాయిల్, తలారి శంకరయ్య, నాగరాజు, మైనుద్దీన్, ఖలీల్, సరూప, సాదుల్, పవన్ కుమార్, సైదాబీ, అంజయ్య, బాగమ్మతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం.




**సందేశం టైమ్స్ కొండపాక :** ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం అని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ తోటి వారి పట్ల ప్రేమ ఆప్యాయతతో మెలగాలి అని కుకునూర్ పల్లి సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య , పి.ఎన్.ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్ లు అన్నారు. కుకునూర్ పల్లి మండలం కేంద్రం లోని వేద ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అథితులగా హజరైనారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిన్ననాటి నుండి మంచి సుగుణాలను అలవర్చుకున్నట్లయితే జీవితంలో ఉన్నతంగా ఎదగగలరని పేర్కొన్నారు. అంతకు ముందు ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ఫాదర్ జూలియన్, పాఠశాల కరస్పాండెంట్ పసుల సంతోష్ , ప్రిన్సిపాల్ శోభరాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఐదు జిల్లాలు, 23 మండలాలు, 121

# గ్రామాల గుండా అమరావతి ఔటర్ రింగ్ రోడ్

**అమరావతి ప్రతినిధి సందేశం టైమ్స్ :** రాజధాని అమరావతి అభివృద్ధిలో కీలక మైలురాయిగా భావిస్తున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (%ా==%) ప్రాజెక్ట్ ఐదు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల గుండా విస్తరించనుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధికి భారీగా దోహదపడనుందని అధికారులు భావిస్తున్నారు.




**గుంటూరు జిల్లా పరిధిలోకి వచ్చే గ్రామాలు :**

- మంగళగిరి మండలం: కాజా, చిన్నకాకాని
- గుంటూరు తూర్పు మండలం: గుంటూరు, బుడంపాడు, యేటుకూరు
- గుంటూరు పడమర మండలం: పొతూరు, అంకిరెడ్డిపాలెం
- మెడికొండూరు మండలం: సిరిపురం, వరగాణి, వేలవర్తిపాడు, మెడికొండూరు, డోకిపర్రు, విశదల, పెరేచర్ల, మండపాడు, మంగళగిరిపాడు
- తాడికొండ మండలం: పాములపాడు, రావెల
- దుగ్గిరాల మండలం: చిలువూరు, గోదావర్రు, ఎమాని, చింతలపూడి, పెనుములి, కాంతరాజుకొండూరు
- పెదకాకాని మండలం: నంబూరు, అనుమార్లపూడి, దేవరాయబోట్లపాలెం
- తెనాలి మండలం: కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కాటేవరం, సంగం జగర్లమూడి
- కొల్లిపర మండలం: వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అథోట
- చేబ్రోలు మండలం: నరకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు
- వట్టిచెరుకూరు మండలం: కోర్నేపాడు, అనంతవరప్పాడు, చామల్లమూడి, కుర్నూతల

**పల్నాడు జిల్లా పరిధి :**

- పెదకూరపాడు మండలం: ముస్సాపురం, పాటిబండ్ల, తాళ్లూరు, లింగంగుంట్ల, జలాల్‌పురం, కంభంపాడు, కాశీపాడు
- అమరావతి మండలం: ధరణికోట

అమరావతి నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాలు నగరాలకు మరింత చేరువవుతాయని, భూముల విలువ పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్ట్ అమలుపై ప్రజల్లో ఆసక్తి నెలకొనగా, ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధిపై ఆశలు పెరుగుతున్నాయి.

# రష్యాలో వీధులు శుభ్రం చేస్తున్న భారత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్



**సెయింట్ పీటర్స్‌బర్గ్ ఎ సందేశం టైమ్స్ :** బతుకు తెరువు కోసం రష్యా వెళ్లిన ఒక భారతీయ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కడ వీధులు ఊడ్చుతూ ఉపాధి పొందుతున్న ఘటన నెట్టింట వైరల్‌గా మారింది. వారసత్వ, కళా ాంస్కృతిక కట్టడాలకు పెట్టింది పేరైన రష్యాలోని రెండో అతిపెద్ద నగరం సెయింట్ పీటర్స్‌బర్గ్ వీధుల్లో భారతీయ యువకుడు చీపురు పట్టుకుని పనిచేస్తుండడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నాలుగు నెలల క్రితం సుమారు 17 మంది భారతీయులు ఉపాధి కోసం రష్యాకు వెళ్లగా, వారిలో ఒకరైన ముఖేష్ మండల్ గతంలో భారత్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేశాడు. ప్రస్తుతం అక్కడి కొలోమైజస్కోయే అనే సంస్థ ద్వారా వీధులు, రోడ్లు శుభ్రం చేసే పనిని చేస్తున్నాడు. రష్యాలో వీధి శుభ్రత పనివారి కొరత ఉండటంతో ఇతర దేశాల నుంచి కార్మికులను తీసుకొచ్చి ఈ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. ముఖేష్‌కు వసతి, భోజన సౌకర్యాలతో పాటు నెలకు 1 లక్ష రూబెల్స్ (సుమారు రూ.1.1 లక్షలు) వేతనం చెల్లిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. భారత్‌లో ఉన్నప్పుడు తాను సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేశానని, మైక్రోసాఫ్ట్ సంస్థలో ఏఐ, చాట్‌బాట్, జీపీటీ వంటి విభాగాల్లో అనుభవం ఉందని ముఖేష్ తెలిపారు. అయితే సంపాదనను పొదుపు చేసుకోవాలన్న లక్ష్యంతో రష్యాకు వచ్చానని చెప్పారు. వీధులు శుభ్రం చేసే పనిని ఎందుకు ఎంచుకున్నారని మీడియా ప్రతినిధులు అడగ్గా, "నేను భారతీయుడిని%ా% పని చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదు. పని దేవుడు ఇచ్చిన వరం. అవసరమైతే టాయిలెట్లు శుభ్రం చేసే పనికీ వెనకాడను" అని ఆయన స్పష్టంగా చెప్పారు. పనిచేయడమే తన ప్రథమ కర్తవ్యమని, ఎక్కడైనా ఏ పని అయినా నిజాయితీగా చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కొలోమైజస్కోయే కంపెనీ హెడ్ మరియా త్యాబినా మాట్లాడుతూ, భారత్ నుంచి వచ్చిన 17 మంది కార్మికులు యంత్రాల సాయం లేకుండా వీధులు, రోడ్లు శుభ్రం చేస్తున్నారని చెప్పారు. ఎంపికైన వారికి వసతి, భోజనం, ప్రత్యేక దుస్తులతో పాటు పని ప్రాంతానికి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. 19 నుంచి 43 ఏళ్ల వయస్సు మధ్య ఉన్నవారిని ఈ పనికి ఎంపిక చేశామని, వారిలో రైతులు కూడా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈ ఘటన పని గౌరవాన్ని చాటుతూ, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే భారతీయుల కష్టపాటును మరోసారి ప్రపంచానికి తెలియజేస్తోంది.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి - అనిల్ కుమార్





**సందేశం టైమ్స్ - శేరిలింగంపల్లి :** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కాళ్ళ పై తాము నిలబడాలని షిర్డీ సాయి సేవా సమితి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ అన్నారు. అక్షయ శక్తి వెల్ ఫేర్ అసోసియేషన్, అక్షయ దాగా ఆధ్వర్యంలో బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని షిర్డీ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న వారు అదే పట్టుదలతో ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు. అక్షయ శక్తి సి ఈ ఓ. నారాయణ్ ఏబి అయ్యర్ మాట్లాడుతూ మహిళల సాధికారికత కోసం దేశ వ్యాప్తంగా 94 సెంటర్లలో 12 వేల మంది కి శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని, అందుకే ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నేర్చుకున్న విద్యను వృథా చేయకుండా తమ పక్కవారికి కూడా సహాయ పడాలని శిక్షకురాలు నాగమణి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కలిపి 2030 వరకు ఒక మిలియన్ మంది కి శిక్షణనివ్వడానికి ప్రణాళికలు వేసుకున్నామన్నారు. ఇప్పటికీ రెండు బ్యాచ్ లు పూర్తయ్యాయని త్వరలోనే మూడో బ్యాచ్ మొదలు పెడతామన్నారు. ఒక్కో బ్యాచ్ కు 60 మంది ఉంటారని, ఎవరైనా నేర్చుకోవాలనుకుంటే రావొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాం రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, యువరాణి, రాజేష్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులకు చేరుకున్న మాజీ సీఎం వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబర్ 23 (సందేశం టైమ్స్):** కడప జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసేందుకు క్యాంపు కార్యాలయం వద్ద జనాలు కిక్కిరిసిపోయారు. వైయస్ జగన్ను చూసిన జనాలు ఈలలు, కేకలు వేశారు. అనంతరం ఆయన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా జగన్ ను కలుసుకునేందుకు వైయస్సార్ అభిమానులు ఎగబడ్డారు. అందరికీ అభివాదం చేసుకుంటూ జగన్ వెళ్లారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. బుధవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఎస్టేట్లో తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించి అనంతరం పులివెందుల చేరుకుంటారని వైసీపీ వర్గీయులు వెల్లడించారు. 25వ తేదీ క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక సీఎస్ఐ చర్చి లో పాల్గొని అనంతరం పులివెందుల నుంచి బెంగళూరు వెళతారని వారు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ శాంతి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలి





**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 23** శాంతి, ప్రేమ, సేవా గుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అని ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గం మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలన్నారు. అన్ని వర్గాల పండుగలను గౌరవించి, ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలు చర్చిల నుంచి పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం





**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని బయ్యన్న కోడూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ జాతరను పూజారి బాలమణి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలు, వడి బియ్యం కానుకలుగా సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామం పచ్చని పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఎల్లమ్మ తల్లిని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఏ. మల్లేశం, ఆర్. నారాయణ రెడ్డి, ఆర్. రాజేందర్ రెడ్డి, ఎం. నవీన్, ఎం. వేణుగోపాల్, కె. నరేష్, బి. మల్లేశంతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా రంగంలో నారాయణఖేడ్ పాఠశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు




**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23డిసెంబర్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ విద్యా ప్రగతిని సాధిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ ప్రభుత్వ పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నదుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఉత్తమ పాఠశాల గా ఎంపిక చేసి ఎడ్యుకేషన్ ఎక్సెంట్ అవార్డ్ ను పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ కు అందజేశారు.. హైదరాబాద్ లో నోవాటల్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ వి వి లక్ష్మీనారాయణ, కార్యక్రమం నిర్వాకులు సంధ్యా రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చేదించడం గురుతర బాధ్యత అన్నారు. అందుకోసం ప్రతినిత్యం కృషి చేసిన ఉపాధ్యాయులను సమాజం గుర్తించి వారి అడుగుజాడలో విద్యార్థులు నడవాలి అన్నారు. నూతన టెక్నాలజీని విద్యార్థులకు అందించేలా ప్రతి ఒక పాఠశాల కృషి చేయాలన్నారు.. ప్రత్యేకంగా నారాయణ ఖేడ్ ఉన్నత పాఠశాల ఎంపిక చేయడానికి 900 మంది విద్యార్థులు ఉండడంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలతో పాఠశాల అభివృద్ధికి ప్రతినిత్యం క్రిషి చేయడం అన్ని రంగాలలో పాఠశాల ముందు ఉండడం కారణమని నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్,చంద్రశేఖర ఆచార్య తదితరులు పాల్గొన్నారు

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006